
Assembles Of The Living Elohim, India Presents.................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

A.O.T.L.E. India, Malikipuram



Postal Regd. No. H/APM/01 Valid upto December 2009
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To
Bro./Sis,


Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038, 99493-00230

VOLUME : 10 August 2006 Pages : 4 Issue : 104

# ఆది అపోస్తలులుల సమాజము ఏది? -1

క్రైస్తవ లోకంలో ఎన్నో శాఖలు / మిషనులు / గ్రూపులు / ఫెలోషిప్పులు ఉన్నాయి. ఎవరికి వారే మేము బోధించేదే సత్యము, మా సంఘమే పరలోకం వెళతాది అంటూ గొప్పలు చెప్తున్నారు. విశ్వాసులు కూడా వారి వారి అంతస్తులను బట్టియూ / వారి వారి ఉద్దేశ్యములు, ఊహలను బట్టియు వారికిష్టమైన మందిరాలకు పోవుచున్నారు. కొంతమంది విశ్వాసులైతే పూర్వీకుల పారంపర్యాచారమును బట్టియు, కొందరైతే వారి సేవకులను బట్టియు మందిరాలకు వెళ్ళుచూ కాలం గడుపుచున్నారు. అందరి వద్దనూ ఒకే బైబిలు ఉన్నప్పటికీ వందలాది మత శాఖలుగా క్రైస్తవులు విభజింపబడి బ్రతకడాన్కి గల కారణం వారిని నడిపించు నాయకుల, సంఘముల రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మాత్రమే. నిజానికి ఏ క్రైస్తవ విశ్వాసికీ సత్యము అవసరలెద్దు. సత్యాన్వేషణ అంతకన్నా కుదరదు. అశాశ్వతమైన ఈలోక సంఘంలో ఐ మీన్ ఈ సొసైటీలో గౌరవము, మర్యాద, పరువు, ప్రతిష్ట మొదలగు వాటికి బానిసలై వాక్యమును ఎవరూ పట్టించుకోవడం లేదు. చూడండి, విశ్వాసులు సొసైటీలో వాళ్ళ రేంజ్‌ని బట్టి మరియు వారి సోషల్ స్టేటస్‌ను బట్టి మందిరాలకు వెళ్ళుచు ఉంటారు, మంచిది. కాని వారు ఫిజికల్‌గా సొసైటీలో రేంజ్ / సోషల్‌స్టేటస్ ఆలోచిస్తున్నారే గాని స్పిరిట్యువల్‌గా వారి వాక్య రేంజ్ / స్టేటస్ ఏమిటో కూడా వారు ఆలోచించాలి గదా? ఎంతో గొప్ప గొప్ప చదువులు చదివిన వారు సహితం వాక్యాన్ని పరిశీలించడం మానేసి కామన్‌సెన్స్ కూడా లేని వారి వలె మాట్లాడుట చూస్తుంటే నాకు చాలా బాధగా ఉంటుంది.

కర్ణాటక రాష్ట్రంలో చాలా పెద్ద హోదాలో ఉన్నవ్యక్తితో ఒకసారి నేను బైబిల్ గూర్చి మాట్లాడాను. అతను నా బోధ విషయమై అభ్యంతర పడిపోయి చాలా నీచంగా మాట్లాడాడు. బైబిలు ఏ భాషలో వ్రాయబడింది? అని నేనడిగితే, పాత నిబంధన హెబ్రీ భాషలోను, క్రొత్త నిబంధన గ్రీకులోను అన్నాడు. క్రొత్త నిబంధనలో (మత్తయి నుండి ప్రకటన వరకూ) గ్రీకు పదాలు ఎన్ని ఉన్నాయి? హెబ్రీ పదాలు ఎన్ని ఉన్నాయి? అని అడిగాను. గ్రీకులో వ్రాయబడినప్పుడు గ్రీకు పదాలే ఉంటాయి గాని హెబ్రీ పదాలెందుకుంటాయి? అన్నాడు.

అయితే ఇమ్మానుయేల్, మెస్సీయ, ఏలీ ఏలీలామా సబక్తానీ, తలితాకుమీ, ఎప్ఫత్తా, గొల్గొతా మొదలగు పదాలన్నీ గ్రీకు పదాలా? కాదు హెబ్రీ పదాలు అన్నాడు. చూడండి "బాప్టిజం" అను పదము గ్రీకు. దాని హెబ్రీపదము ఏమిటి అని అడిగాను. తెలియదు అన్నాడు.

మెస్సీయ ఏ భాషలో మాట్లాడాడు? అపోస్తలుడైన సౌలు ఏ భాషలో మాట్లాడాడు చెప్పండి అని అడిగాను. మెస్సీయ అరమిక్ భాషలోను, సౌలు గ్రీకు భాషలోను మాట్లాడాడు అన్నాడు దానికి బైబిల్లో ఏమైనా లేఖనాలు - దాఖలాలు ఉన్నాయా? అని అడిగాను. నేనంత గొప్ప బైబిలు మేధావిని కాను అన్నాడు. కాని ఈలోకంలో మీరు చాలా గొప్ప ఉన్నతమైన హోదాలో ఉన్నారు గదా! అన్నాను. గొప్పవారు, పెద్దవారు గొప్పవాటినే ఎంచుకుంటారు గాని పుచ్చువంకాయల్లాంటి పుచ్చువి ఎంచుకోరు కదా! అన్నాను. ఏమిటి పుచ్చువి? అని ఎదురు ప్రశ్నవేసాడు. మీరు నమ్మిన సిద్ధాంతములు, మీరు నమ్మిన సేవకులు, మీరు ఆశ్రయించిన మందిరాలు పుచ్చువి, అన్నాను.

లోక రక్షకుడుగా వచ్చిన మెస్సీయ మరియూ అపోస్తలుడైన సౌలు ఏ భాషలో మాట్లాడారో వాక్యంలోనే చూద్దాం. ఒక్క పది నిమిషాలు నాకు సమయం యివ్వండి అన్నాను. కుదరదు నాకు చాలా బిజీ వర్క్ ఉంది అని సరే పది నిమిషాలే అన్నాడు. అయితే అ॥కార్య॥ 26:14 నుండి చదువుదాం అన్నాను.

**"మేమందరమును నేలపడినప్పుడు - సౌలా సౌలా, నన్నెందుకు హింసించుచున్నావు? మునికోలలకు ఎదురుతన్నుట కష్టమని హెబ్రీ భాషలో ఒక స్వరము నాతో పలుకుట వింటిని. అప్పుడు నేను - సర్వాధికారీ, నీవు ఎవడవు అని అడుగగా సర్వాధికారి నేను - నీవు హింసించుచున్న యషువను....."**

ఈ సన్నివేశంలో మెస్సీయ గారు + సౌలు గారు మాట్లాడింది హెబ్రీ భాషలోనే కాదంటారా? మెస్సీయ అరమిక్‌లో మాట్లాడలేదు. సౌలు గ్రీకులో మాట్లాడలేదు ఏమంటారు? అని అడిగితే, వాక్యంలో చూపించారు గదా నమ్ముతాను అన్నాడు.

అటులనే అ॥కార్య॥ 22:1,2 కూడా చదువుదాం. **"సహోదరులారా, తండ్రులారా, నేనిప్పుడు మీ యెదుట చెప్పు సమాధానము నాలకించుడి. అతడు హెబ్రీ భాషలో మాటలాడుట వారు విని ఎక్కువ నిశ్శబ్దముగా ఉండిరి."** ఈ వాక్యం కూడా సౌలు హెబ్రీ భాషలో మాట్లాడినట్లు ఋజువు చేస్తుంది.

అయితే మన / నా ప్రశ్న ఏమంటే, హెబ్రీ భాషలో సౌలుతో మాట్లాడిన మెస్సీయ తన పేరును హెబ్రీ భాషలోనే చెప్పాడు.

1. అ॥కార్య॥ 9 :5 నీవు హింసించుచున్న......**యషువ**......ను;
2. అ॥కార్య॥ 22:8 నీవు హింసించుచున్న......**యషువ**......ను అని నాతో చెప్పెను.
3. అ॥క్యా॥ 26:15 నీవు హింసించుచున్న......**యషువ**......ను

హెబ్రీ భాషలో మెస్సీయ చెప్పిన ఆపేరు గ్రీకు బైబిల్లో ఉందా? లేదు. పోనీ గ్రీకు బైబిలు నుండి తర్జుమా చేయబడిన ఇంగ్లీష్ బైబిల్లో ఆ గ్రీకు పేరు ఉందా? లేదు. పోనీ ఇంగ్లీషు బైబిలు నుండి కన్నడలోకి అనువదించబడిన మీ కన్నడ బైబిల్లో ఆ ఇంగ్లీషు పేరు ఉందా? లేదు. భాష భాషకూ పేరు మారిపోతుందా? అని అడిగాను. చాలా ఆశ్చర్యంగా ఉందే? అన్నాడు. ఆశ్చర్యం కాదండి సార్ మోసం. బైబిల్ సొసైటీ వాళ్ళ మోసం అలా ఉంది. తర్జుమాలలో ఆయన రక్షణ నామం తీసివేసారు.

మత్తయి సువార్త : 1:1-16లోను, లూకా సువార్త 3:23-38లోను మెస్సీయ పితరుల వంశావళి వ్రాయబడి ఉంది. ఆ పేరులన్నీ హెబ్రీ భాషలోనివే హెబ్రీ భాషలోనే ఉంచారు. పాపం గ్రీకులో వాటిని ఎలా వ్రాయాలో / ఎలా తర్జుమా చేయాలో వీరికి తెలియలేదేమో?

మనుష్యుల పేర్లు, నదులపేర్లు, సముద్రములపేర్లు, స్థలాల పేర్లు భాష భాషకూ మారిపోతాయాండీ? అని అడిగితే, ఆలోచనలో పడ్డాడు పెద్దాయన.

యెరూషలేం, యూదయ, సమరయ, బెత్లెహేం, ఇశ్రాయేల్, కానా, రామా, నజరేతు, జెబూలూను, నఫ్తాలి, యొర్దాను, గలిలయ, కపెర్నహోం, గదరేని, యెరికో, హెబ్రోను, ఎమ్మాయి, బేతెలు, బేతనియ, యొప్పే, లుద్ద, కైసరియ, కర్మెలు, తోలమయి, తూరు, సీదోను, గాజా, దమస్కు, బెత్పగె, కొరాజీనా, బెత్సయిదా, మొదలగు పట్టణములు స్థలముల పేర్లు అన్నీ గ్రీకు భాషలోకి ఎలా మార్చాలో బైబిలు సొసైటీ అనువాదకులకు తెలియలేదా?

అపోస్తలుల పేర్లు మత్తయి 10:2-4లోను, మార్కు 3:16-19లోను, లూకా 6:14-16లోను వ్రాయబడి ఉన్నవి. వారి పేర్లను కూడా హెబ్రీ నుండి గ్రీకులోకి ఎలా తర్జుమా చేయాలో తెలియక వదిలేసినట్లేనా?

పేతురు అసలు పేరు కేఫా : 1కొరింథీ 9:5 / యోహాను 1:42
సౌలు అసలు పేరు సౌలు : అ॥కార్య 13:9
క్రీస్తు అసలు పేరు మెస్సీయ : యోహాను 4:25

అసలు పేరును మరుగుచేసి డూప్లికేట్ పేరును అమలులోకి తీసుకు వచ్చిన బైబిలు సొసైటీ వారు క్రైస్తవ లోకమునంతా మోసగించలేదా? నేటికినీ వారు మోసగించుచూనే ఉన్నారు గదా?

**"యషువ"** అని హెబ్రీ భాషలో ఉండవలసిన పేరును ఈసస్ అని గ్రీకులో, జీసస్ అని ఇంగ్లీషులో ఈసా అని హిందీలో యేసు అని తెలుగులో వ్రాసారు. అసలు పేరును మరుగు చేసారు.

అటులనే **"మెస్సీయ"** అని హెబ్రీ బాషలో ఉండవలసిన పేరును క్రిస్తోస్ అని గ్రీకులో, క్రైస్ట్ అని ఇంగ్లీషులో, మస్సీ అని హిందీలో, క్రీస్తు అని తెలుగులో అనువదించారు.

| హెబ్రీ | గ్రీకు | ఇంగ్లీషు | హిందీ | తెలుగు |
|---|---|---|---|---|
| యషువ | ఈసస్ | జీసస్ | ఈసా | యేసు |
| మెస్సీయ | క్రిస్తోస్ | క్రైస్ట్ | మస్సీ | క్రీస్తు |
| ఇమ్మానుయేల్ | ? | ? | ? | ? |
| నతానియేల్ | ? | ? | ? | ? |
| కద్మియెల్ | ? | ? | ? | ? |
| హల్లెలూయ | ? | ? | ? | ? |
| ఆమెన్ | ? | ? | ? | ? |

హెబ్రీ భాషనుండి గ్రీకునకు, గ్రీకు నుండి ఇంగ్లీషునకు, ఇంగ్లీషు నుండి హిందీనకు, హిందీ నుండి తెలుగునకు వచ్చే సరికి ఇంత మార్పు వచ్చుచున్నట్లయితే మీ పేరు కూడా మార్పు చెందాలి గదా? మిమ్ములను మీరే పరీక్షించుకుని మీపేరు హిందీలోను, ఇంగ్లీషులోను, గ్రీకులోను, హెబ్రీలోను ఏమైయున్నదో చెప్పగలరా? అని అడిగితే, సమాధానం లేదు.

**మన ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ్యాన్ని బలపర్చు నిమిత్తం సంఘ సంస్కరణ చేయు నిమిత్తం, ప్రజలను పరలోక రాజ్యం తీసుకొను వెళ్ళు నిమిత్తం సర్వమూ వదులుకొని, ఉద్యోగాలు వదులుకొని, ఆఖరికి వివాహములు కూడా నిషేదించి భక్తులుగా నటించుచున్న వారు సహితం సత్యమును ప్రజలకు చెప్పుటలేదు. రేడియో బోధకులుగాని, టి.వి. బోధకులుగాని, సర్వమూ వదిలి వచ్చిన సన్యాసులు గాని, ఒన్ అండ్ ఓన్లీ ఇంటర్నేషనల్ డైనమిక్ ఛాలెంజింగ్ అని డప్పాలు కొడుతున్న వారు సహితం ఈ నామము (యషువ మెస్సీయ) విషయంలో అపజయశాలులుగానే ఉన్నారు. పైగా సత్యమును ఎదిరించు దుష్టులుగా సమాజంలో ఉన్నారు.**

అపోస్తలుడుగాని, ప్రవక్తగాని, సంస్కర్తగాని, దేవునినోరు అనిపించుకొనువాడు గాని యషువ మెస్సీయ నామమునకు వ్యతిరేకమైన వ్రాతలు వ్రాయవచ్చునా? సర్వమూ వదిలి వచ్చిన వారు సత్యమును ప్రకటించక అబద్ధమును ప్రచారము చేయుట ఏల? పైగా సత్యముపై తిరుగుబాటు చేయుట ఏమిటి?

పరిశుద్ధాత్మ పొందామని చెపుతూ, భాషలు మాట్లాడుచూ సత్యమును గ్రహించని సత్యమును అంగీకరించని మిమ్మలను ఆయన సేవకులని మేమెలా నమ్మాలి? యషువ మెస్సీయ అడుగు జాడలు గాని, ఆయన మాదిరిని గాని గుర్తించని / అనుసరించని మిమ్ములను ఆయన భక్తులని ఎలా నమ్మమంటారు?

**"యషువ మెస్సీయ" అని తీరాలా?** అంటూ సింహనాదం అనే పుస్తకంలో అద్దంకి రంజిత్ ఓఫీర్ గారు 147వ పేజీ నుండి 153వ పేజీ వరకూ చెత్త వ్యాఖ్యానం చేసారు.

చూడండి బ్రదర్ రంజిత్ ఓఫీర్ గారూ....... అ॥కార్య॥ 9:5, 22:8, 26:15 వచనముల ప్రకారం మెస్సీయ గారు సౌలుతో హెబ్రీ భాషలో ఆయన పేరును చెప్పారు. అది బైబిలు సొసైటీ వారు ఉన్నది ఉన్నట్లుగా అనువదించలేదు. ఇక మీ వాదనలో "ఈ సూస్ క్రిస్టోస్" అని గ్రీకులో వ్రాయబడినదని మీరు నమ్మినట్లయితే, అది మానవులు కల్పించినదే గాని మెస్సీయ చెప్పిన పేరు కాదని పై వాక్యముల ద్వారా నిర్ధారించుకోవచ్చును. ఆయన గ్రీకులో మాట్లాడలేదు. హెబ్రీ భాషలోనే మాట్లాడినాడు. అ॥కార్య॥ 9:5, 22:8, 26:15 మరొక్కసారి చదివి మీతప్పును సవరించుకోండి.

అటులనే మీరు వ్రాసిన మరొక అబద్ధపు బోధ, **"క్రైస్తవ విశ్రాంతి దినమేది??"** అంటూ 38వ పేజీ నుండి 53వ పేజీ వరకూ గల సబ్బాతును గూర్చి;

యషువ మెస్సీయ నామమును తప్పు అని ఋజువు చేయుటకు తమరు గ్రీకు బైబిలును ఆశ్రయించారు. అదే గ్రీకు బైబిలు "ఆదివారము" అనే మాటలేదని ఒప్పుకుంటుంది. దీనికి బైబిలు సొసైటీ వారి నిర్ధారణతో కూడిన లెటర్ మేము ఇదివరకు **"బైబిలు సొసైటీ వారి మోసం -1"** అని ప్రింట్ చేసాము. గ్రీకు బైబిల్లో "ఆదివారం" అని లేదు గాని సబ్బాతు అని మాత్రమే ఉంది. గనుక అ॥కార్య॥ 20:7 వచనం మీరు ఇంగ్లీషు బైబిల్స్‌లో చదివితే "On Saturday Evening" అని ఉంటుంది. కాపీలు కావలిస్తే నాకు వ్రాయండి పంపిస్తాను.

మీరు కొద్దిసేపు నన్ను యెజెబెలుగా భావించినా బాధపడనుగాని అబద్ధపు సవాళ్ళు పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి వ్రాస్తున్నాను అని మాత్రం మీరు వ్రాయకండి. ఆంధ్రాలో గొప్పలు చెప్పుకుంటూ, సోది సవాళ్ళు చేస్తున్న క్రైస్తవ బోధకులెవరిలోనూ పరిశుద్ధాత్మ లేదు. ఆఖరికి తమలో కూడా పరిశుద్ధాత్మ లేదు. పరిశుద్ధాత్మ పొందాము అని గంతులు వేస్తున్న వారిలో సహితం నేను పరిశుద్ధాత్మను కనుగొనలేకపోతున్నాను. పరిశుద్ధాత్మ వాక్యానికి వ్యతిరేకమైన వ్యాఖ్యానాలు చేయదు, మాట్లాడదు, వ్రాయదు. ఆఖరిగా! మీరు వ్రాసిన ఒక మాటతో నా మాటలు ముగిస్తాను. **"నిజానికి సార్వత్రిక క్రైస్తవ సంఘంలో పొరపాటు ఎక్కడ జరిగినా, ఎలుగెత్తి ఆ పొరపాటుని ఖండించడమే నాకు దేవుడప్పగించిన పరిచర్య. అలాగే నా బోధలలో కూడా ఒకవేళ ఏమైనా పొరపాట్లున్నాయని ఎవరైనా భావిస్తే, వారు లేఖనాల ఆధారంగా నా పొరపాట్లు ఎత్తిచూపిస్తే నేను వెంటనే నా బోధను ఆ మేరకు సరిజేసుకుంటానని కూడా పునరుద్ఘాటిస్తున్నాను" సింహనాదం 157,158 పేజీలలో**

-బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ అను నేను మీ బోధలలో చాలా పొరపాట్లు కనుగొన్నాను. ఒకసారి హైదరాబాద్‌లో మీ ఇంటికి వచ్చాను. మిమ్ములను పరిచయం చేసుకున్నాను. మన సోదరుడు బాలయ్య (పాడేరు) మీ పుస్తకాలన్నీ నాకు యిచ్చారు. చదివాను. మరళా మరళా చదువుతున్నాను. మీది అపోస్తలుల బోధ కాదని, ఆది అపోస్తలులకు మీ బోధకూ అసలు సంబంధం లేదని ఋజువు పరుస్తున్నాను. మీరు రాసిన పుస్తకాలు (యుగాంతం, సింహనాధం, ప్రభురాత్రి భోజన రహస్యం, దేవుని గంధ్ర గొడ్డలి, పరిశుద్ధ దేవుని గూర్చిన జ్ఞానము, దేవుని విశ్వ ప్రణాళిక) అన్నీ వాక్య విరుద్ధములై యున్నవి. కొన్ని విషయములు సత్యమే గాని, మీరు వ్రాసినవి అన్నీ సత్యము కావు. సమాధానం నాకు వ్రాత పూర్వకంగా కావాలి. దానిని నేను మా పత్రికలో ప్రకటించాలి. మిమ్మును రంజిత్ ఓఫీర్ అనే పిలవాలా? లేక ఎలా పిలిచినా పలుకుతారా? ఇదేనా మీ ఫోన్ నంబర్ 98854 50498? మీ జవాబు కోరదమైనది.

ఆది అపోస్తలులంతా యషువ మెస్సీయ మాదిరిని / అడుగు జాడలనే వెంబడించారు. చూడండి ప్రియ చదువరులారా! "క్రైస్తవ్యం" అనే పదమే తప్పు. క్రీస్తు కాదు మెస్సీయ అనునది సత్యము. మెస్సీయను వెంబడించువారు నజరేయులని (అ॥కార్య॥ 24:5) పిలవబడ్డారే గాని క్రైస్తవులు అని కాదు. క్రైస్తవ్యం అనునది కేథలిక్కుల నుండి వచ్చినది గాని యెరూషలేం నుండి, యూదయ సాంప్రదాయము నుండి కాదు. యషువ మెస్సీయ తన సమాజమును స్థాపిస్తానన్నాడు. మత్తయి 16:18. ఆ సమాజమునకు శిరస్సు పునాది ఆయన మాత్రమే 1.కొరింథీ 3:11, ఎఫెసీ 2:20, కొలస్సీ 1:18. ఆయనే బోధకుడు తండ్రి, గురువు మత్తయి 23:8-10. ఆయన శిష్యులను మెస్సీయను వెంబడించువారని (అ॥కార్య 11:26, 26:28, 1పేతురు 4:16) హెబ్రీ బైబిలునందు వ్రాయబడియున్నది. ఇంచుమించు 120 మందితో ప్రారంభమైన ఆసమాజము (అ॥కార్య॥ 1:15) పెంతెకోస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మతో నింపబడి 3000 మంది ఆ సమాజమునకు చేర్చబడిరి. అ॥కార్య॥ 2:41. అది బైబిల్ చెపుతున్న నగ్న సత్యం.

అ॥కార్య॥ 1:15 : ఆ కాలమందు ఇంచుమించు నూట ఇరువది మంది సహోదరులు కూడి యుండగా........

అ॥కార్య॥ 2:41 : ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి.

అ॥కార్య॥ 2:47 : మరియు సర్వాధికారి రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను

అ॥కార్య॥ 4:4 : వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదువేలు ఆయెను.

అ॥కార్య॥ 5:14 : పురుషులను స్త్రీలును అనేకులు మరియెక్కువగ విశ్వాసులై సర్వాధికారి పక్షమున చేర్చబడిరి.

అ॥కార్య॥ 6:7 : ఎలోహీం వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను. మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి.

అ॥కార్య॥ 8:14 : సమరయ వారు ఎలోహీం వాక్యము అంగీకరించిరని యెరూషలేములో అపోస్తలులు విని

అ॥కార్య॥ 9:31 : కావున యూదయ గలిలయ సమరయ దేశము లందంతట సమాజము క్షేమాభివృద్ధి నొందుచు సమాధానము కలిగియుండెను. మరియు సర్వాధికారినందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను.

అ॥కార్య॥ 11:1 : అన్యజనులును ఎలోహీం వాక్యము నంగీకరించిరని అపోస్తలులును యూదయ యందంతట నున్న సహోదరులు వినిరి.

అ॥కార్య॥ 13:43 : అనేకులు యూదులును, భక్తిపరులైన యూదమత ప్రతిష్ఠులును - సౌలును బర్నబాను వెంబడించిరి.

అ॥కార్య॥ 13:48 : నిత్యజీవమునకు నిర్ణయింపబడిన వారందరు విశ్వసించిరి.

అ॥కార్య॥ 14:1 : అనేకులు యూదులును గ్రీసు దేశస్థులును విశ్వసించిరి.

అ॥కార్య॥ 16:5 : గనుక సమాజములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను.

అ॥కార్య॥ 16:15 : ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందినప్పుడు....

అ॥కార్య॥ 16:33 : అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి.

అ॥కార్య॥ 17:4 : వారిలో కొందరును, భక్తి పరులగు గ్రీసుదేశస్థులలో చాలా మందియు, ఘనతగల స్త్రీలలో అనేకులును ఒప్పుకొని సౌలుతోను సీలతోను కలిసికొనిరి.

అ॥కార్య॥ 17:12 : అందుచేత వారిలో అనేకులును, ఘనత గల గ్రీసు దేశస్థులైన స్త్రీలలోను పురుషులలోను చాలా మందియు విశ్వసించిరి.

అ॥కార్య॥ 17:34 : అయితే కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసించిరి. వారిలో అరేయొపగీతుడైన దియొనూసియు, దమరి అను ఒక స్త్రీయు, వీరితో కూడా మరి కొందరు నుండిరి.

అ॥కార్య॥ 18:8 : ఆ సమాజ మందిరపు అధికారియైన క్రిస్పు తన ఇంటివారందరితో కూడ సర్వాధికారినందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి.

అ॥కార్య॥ 19:7 : వారందరు ఇంచుమించు పండ్రెండుగురు పురుషులు.

అ॥కార్య॥ 19:18 : విశ్వసించినవారు అనేకులు వచ్చి, తాము చేసిన వాటిని తెలియజేసి ఒప్పుకొనిరి.

అ॥కార్య॥ 19:20 : ఇంత ప్రభావముతో సర్వాధికారి వాక్యము ప్రబలమై వ్యాపించెను.

అలా ప్రజలు మారుమనస్సు పొందుచూ వారి పాపక్షమాపణ నిమిత్తమై యషువ మెస్సీయ నామంలో బాప్తిస్మం పొందుచూ సమాజములుగా ఏర్పరచబడ్డారు. యెరూషలేంలో సమాజము, యూదయలో సమాజం, సమరియలో సమాజం, సిరియాలోని అంతియొకయలో సమాజం, పిసిదియాలోని అంతియొక సమాజం, లుస్త్రలో సమాజం, దెర్బేలో సమాజం, ఈకొనియలో సమాజం, ఫిలిప్పీలో సమాజం, థెస్సలొనీకలో సమాజం, బెరయలో సమాజం, ఏథెన్సులో సమాజం, కొరింథులో సమాజం, ఎఫెస్సులో సమాజం, త్రోయలో సమాజం, రోమాలో సమాజం, గలతీలో సమాజం, కొలస్సీలో సమాజం, కెంక్రెయలో సమాజం, ఇంట ఉన్న సమాజములు, సముద్రతీరమున ఉన్న సమాజం, ప్రకటన గ్రంథంలో వ్రాయబడిన ఏడు సమాజములు మొదలగు సమాజములు ఏర్పడ్డాయి.

అన్ని సమాజములకు ఒకే క్రమమును అపోస్తలులు బోధించారు (1కొరింథి 4:17, 14:34, 2వ కొరింథి 11:28). విశ్వసించినవారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. అని అ॥కార్య॥ 4:32 ఋజువు పరుస్తుంది. ఇప్పుడు విశ్వసించిన వారందరిలోను ఈ ఏక హృద్యము ఏకాత్మ ఉన్నదా

## ఆది సమాజములన్నీ ఏనామంలో బాప్తిస్మం పొందారో చూద్దాం

**పేతురు-మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తం ప్రతీవాడు యషువ మెస్సీయ నామమున బాప్తిస్మం పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (అ॥కార్య. 2:38).**

**ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుషులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను (అ॥కార్య. 4:12).**

**యషువ మెస్సీయ నామమందు వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను (అ॥కార్య. 10:48).**

## పొందినవారి ఋజువులు

| యషువ మెస్సీయ నామములో బాప్తీస్మం | తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో బాప్తీస్మము యేసు నామములో బాప్తీస్మము |
|---|---|
| 1.యోహాను ఇచ్చెను .................. యోహాను 1:26 | ఆది అపోస్తలులెవరు తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో గాని, యేసు నామములో గాని బాప్తీస్మములు ఇవ్వలేదు. తెలుగు బైబిలు బయటకు వచ్చేవరకు (1953) "యేసు"- "క్రీస్తు" అనే పదములు ఎవరికీ తెలియవు. |
| 2.యషువ ఆయన శిష్యులు ఇచ్చెను .... యోహాను 3 :22, 4:1,2,3 | |
| 3.3000 మంది పొందారు. .............. అ॥కార్య. 2:38,41 | |
| 4.పురుషులు/స్త్రీలు పొందారు .............. అ॥కార్య. 8:12 | |
| 5.సీమోను పొందాడు .............. అ॥కార్య. 8:13 | |
| 6.సమరయులు పొందారు .............. అ॥కార్య. 8:14-16 | |
| 7.నపుంసకుడు పొందాడు .............. అ॥కార్య. 8:38,39 | |
| 8.కొర్నేలి ఇంటివారు పొందారు .......... అ॥కార్య. 10:47,48 | |
| 9.లూదియా ఇంటివారు పొందారు .......... అ॥కార్య. 16:14,15 | |
| 10.చెరసాల నాయకుని ఇంటివారు పొందారు.. అ॥కార్య. 16:30-33 | |
| 11.కొరింథీయులు పొందారు .............. అ॥కార్య. 18:8 | |
| 12.అపొల్లో పొందాడు .............. అ॥కార్య. 18:24,26,28 | |
| 13.యోహాను శిష్యులు పొందారు .......... అ॥కార్య. 19:5 | |
| 14.సౌలు పొందాడు .............. అ॥కార్య. 22:16 | |
| 15.రోమీయులు పొందారు .............. రోమా 6:3 | |
| 16.క్రిస్పు, గాయి పొందారు .............. 1కొరింథీ 1:15 | |
| 17.స్తెఫను ఇంటివారు పొందారు .......... 1కొరింథీ 1:16 | |
| 18.గలతీయులు పొందారు .............. గలతీ 3:27 | |

బాప్తీస్మము పాపక్షమాపణ నిమిత్తము (అ॥కార్య. 2:38), పాపములను కడుగుకొను నిమిత్తము (అ॥కార్య22:16), రక్షణ నిమిత్తము (1పేతురు 3:21) మెస్సీయను ధరించుకొను నిమిత్తము (గలతీ 3:27) నూతన జీవము పొందిన వారమై నడచుకొనునట్లు మరణములో పాలు పొందుటకై పాతిపెట్టబడుటకు. (రోమా 6:4). మనము పొందవలసియున్నది. కావున సత్యమైన బాప్తీస్మము పొంది పరలోకరాజ్య వారసులుకండి.

## ఆది సమాజములన్నీ ఏ రోజు ఆరాధనకు కూడుకున్నారో చూద్దాం

చాలా మంది పెద్ద పెద్ద బోధకులమనబడినవారు, రేడియోలో దొంగ బోధలు బోధిస్తున్న విశ్వవాణి వారు, అలాగే ఇంకా చాలామంది విశ్రాంతి దినము విషయమై రకరకాలుగా మాట్లాడుట, హేళన చేయుట చూసిన తరువాత ఈ గుడ్డి బోధకుల కళ్ల తెరువ జేయుటకై ఈ అంశమును వ్రాస్తున్నాను.

క్రైస్తవులమని చెప్పుకుంటూ మెస్సీయనే గురువుగా అంగీకరిస్తూ ఆయన అడుగు జాడలలో నడుస్తున్నామని డప్పాలు కొడుతూ ఆదివారం రోజున ఆరాధన ఎలా చేస్తున్నారో ఈ సోది బోధకులు వాక్య ప్రకారంగా ఋజువు చేయవలసినదిగా కోరుచున్నాను. మేము నమ్మిన మెస్సీయ విశ్రాంతి దినమును

ఆచరించినవాడు. మీరు నమ్మిన క్రీస్తు (గలతీ 1:8 క్రీస్తు నామములో ఉన్న లూసీఫర్) ఆదివారం వాడు. గనుక మీరు మేము ఎప్పుడు ఒకటి కాదు. అది ఋజువు పర్చవలసింది వాక్య ప్రకారంగా గాని, మీ సోదె మాటలు లేక మీ ఉద్దేశ్యాలు, లేక మీ తప్పుడు సిద్ధాంతపు మాటలు కాదు. వాక్యము ద్వారా ఋజువు పర్చండి మీ ఆదివారం. విశ్రాంతి దినము శనివారమే గాని ఆదివారము కాదు. "విశ్రాంతి దినము గడిచి పోయిన తరువాత ఆదివారమున" మత్తయి 28:1.

| విశ్రాంతి దినము (శనివారము) SABBATH DAY | ఆదివారము SUNDAY |
|---|---|
| మేము నమ్మిన మెస్సీయ ఆచరించినాడు, అదే రోజున బోధించాడు. ఆయనే మా గురువు, బోధకుడు, తండ్రి, మత్తయి 23:8,9. | |
| **విశ్రాంతిదినమునకు** ఆయన సర్వాధికారి యజమానియై యున్నాడు. మత్తయి 12:8, మార్కు 2:28, లూకా 6:5. | |
| **విశ్రాంతిదినము సర్వాధికారి దినమైయున్నది.** ప్రకటన 1:10 ని మార్కు 2:28తో పోల్చి చదవండి, | |
| **యషువ మెస్సీయ విశ్రాంతిదినమున బోధించుట.** | |
| 1. మార్కు 1:21 వెంటనే **ఆయన విశ్రాంతిదినమున** సమాజ మందిరములోనికి పోయి బోధించెను. | |
| 2. మార్కు 6:2 **విశ్రాంతిదినము** వచ్చినప్పుడు ఆయన సమాజ మందిరములో బోధింప నారంభించెను. | |
| 3. లూకా 4:16 తనవాడుక చొప్పున **విశ్రాంతిదినమందు** సమాజ మందిరములోనికి వెళ్ళి...... | |
| 4. లూకా 4:31 **విశ్రాంతిదినమున** వారికి బోధించు చుండెను. | |
| 5. లూకా 6:6 **విశ్రాంతిదినమున** ఆయన సమాజ మందిరములోనికి వెళ్ళి బోధించుచున్నప్పుడు.... | |
| 6. లూకా 13:10 **విశ్రాంతిదినమున** ఆయన యొక్క సమాజ మందిరములోనికి వెళ్ళి బోధించుచున్నప్పుడు..... | |
| 7. యోహాను 9:14 యషువ బురద చేసి వాని కన్నులు తెరచినదినము **విశ్రాంతిదినము**. | ఆది అపోస్తలులెవరు ఆదివారం ఆరాధనలు చెయ్యలేదు. ఏ దినం అయితే ఆ దినం వారు కూడలేదు. ఎప్పుడు బడితే అప్పుడు రొట్టె –ద్రాక్షారసము ఇవ్వలేదు. |
| **గమనిక :** మెస్సీయ సమాధితో విశ్రాంతిదినము లేదని, ధర్మశాస్త్రము కొట్టివేయబడిందని, ఆదివారము పునరుత్థానదినము అని బోధించే అబద్ధ బోధకులు ఈక్రింది వాక్యములకు సమాధానము చెప్పవలసిఉంది. | |
| **(1) మత్తయి 24:20 (2) మత్తయి 12:39,40** | |
| మెస్సీయ సమాధి తరువాత, ఆరోహణము తరువాత సమాజములు విశ్రాంతి దినముననే ఆచరించినారు. మెస్సీయ అడుగు జాడలైన విశ్రాంతి దినముననే అపోస్తలులు, ఆది సమాజములు నడిచినవి. 1 పేతురు 2:21, 1కొరింథి 11:1. | |
| 1. **లూకా** 23:56 ఆజ్ఞ చొప్పున **విశ్రాంతిదినమున** తీరికగా ఉండిరి. | |
| 2. **అ॥కార్య॥** 13:14 అంతియొకయ వచ్చి **విశ్రాంతిదినమందు** సమాజమందిరములోనికి వెళ్ళి కూర్చుండిరి. | |
| 3. **అ॥కార్య॥** 13:42 ఈ మాటలను మరుసటి **విశ్రాంతిదినము** తమతో చెప్పవలెనని అన్యజనులు వేడుకొనిరి. | |
| 4. **అ॥కార్య॥** 13:44 మరుసటి **విశ్రాంతిదినము** దాదాపుగా ఆ పట్టణమంతయు వాక్యము వినుటకు కూడి వచ్చెను. | |
| 5. **అ॥కార్య॥** 16:13 **విశ్రాంతిదినమున** గవిని దాటి నదీ తీరమున ప్రార్థన జరుగును. కావున అచ్చటికి వచ్చి కూడి వచ్చిన స్త్రీలతో మాట్లాడుచుంటిమి. | |
| 6. **అ॥కార్య** 17:2,4 సౌలు తన వాడుక చొప్పున వారి యొద్దకు వెళ్ళి.... మూడు **విశ్రాంతిదినములు** తర్కించుచుండెను. | |
| 7. **అ॥కార్య** 18:4 ప్రతీ **విశ్రాంతిదినమున** సమాజమందిరములలో తర్కించుచూ..... ఒప్పించుచుండెను. | |
| 8. **అ॥కార్య** 22:19,26:11 మెస్సీయను వెంబడించు వారిని సౌలు **సమాజ మందిరములలోనే** కొట్టి హింసించాడు. | |
| **గమనిక :** సమాజమందిరములు **విశ్రాంతిదినమయిన** శనివారముననే తెరువబడును. **యెహెజ్కేలు** 46:1. ఈ క్రింది వాక్యములు కూడా చదవండి. **అ॥కార్య** 9:20, 13:5, 14:1, 17:10, 18:4, 19:8. | |

❖ **ఆదివారం అను ప్రసక్తి ఆది సమాజములకు లేదు. ఆదివారం అనుపదము గ్రీకు బైబిల్లో లేదు.**

**THE CONCORDANT VERSION OF THE SACRED SCRIPTURES**

**The 'Sunday' not found in Greek**

Only the word 'Sabbath' is found in the Greek Bible

1. **Matthew 28:1 (మత్తయి 28:1)**
¢OYe °de **sabbatwn** th epijwskoush eiV mian sabbatwn hlqen ᴳMariam h Magdalhnh kai h al-lh ᴳMaria qewrhsai ton tajon.

2. **Mark 16:2 (మార్కు 16:2)**
ᴵkai lian prwi th mia twn **sabbatwn** ercontaiᵁ epi to ᴳmnhmeion anateilantoV tou hliou.

3. **Mark 16:9 (మార్కు 16:9)**
ᴵAnastaV deᵁ prwi prwth **sabbatou** ᴵejanh prw-tonᵁ ᴳMaria th Magdalhnh, ᴵpar¢ hV ekbeblhkei epta daimonia.

4. **Luke 24:1 (లూకా 24:1)**
Th de mia **sabbatwn** orqrou baqewV epi to ᴵm nhma hlqon jerousai a htoimasan ᴼarwmataᵀ.

5. **John 20:1 (యోహాను 20:1)**
Th de mia twn **sabbatwn** ᴳMaria h Magdalhnh ercetai prwi skotiaV eti oushV eiV to mnhmeion kai blepei ton liqon hrmenon ᵀ ek ton mnhmeiou.

6. **John 20:19 (యోహాను 20:19)**
touto de eipen shmainwn poiw **sabbatwn** qanatw doVasei ton qeon. kai touto eipwn legei autw akolouqei moi.

7. **Acts 20:7 (అ॥కార్య॥ 20:7)**
¢En de th mia twn **sabbatwn** sunhgmenwn hmwn klasai arton, o PauloV dieleto autoiV mellwn eVienai th epaurion, pareteinen te ton logon mecri mesonuktiou.

8. **1 Corinthians 16:2 (1కొరింథి 16:2)**
kata mian ᴳ**sabbaton** ekastoV umwn par' eautw tiqetw qhsauriVwn o ti ean ᴳeuodwtai, ina mh otan elqw tote logeiai ginwntai.

**తెలుగు బైబిల్లో ఎనిమిది చోట్ల అనగా మత్తయి 28:1, మార్కు 16:2,9, లూకా 24:1, యోహాను 20:1,19, అ॥కార్య॥ 20:7, 1కొరింథి 16:2లో సబ్బాతు అని తర్జుమా చేయదానికి బదులు ఆదివారం అని తప్పు తర్జుమా చేసి క్రైస్తవులందరిని నాశనపు గోతులోనికి నడిపించుచున్న ఘనులు బైబిలు సొసైటీ వారు.మీరు పోయి వారిని నిలదీసి అడగండి.** ఆదివారం పునరుత్థాన దినం, రొట్టె విరిచిన దినం, చందా ప్రోగుచేసిన దినం అని మీరు అబద్ధాలు చెబితే సత్య సంబంధులు నమ్మరు. వాక్యము తెలిసిన వారు అసలే నమ్మరు. అర్థమయ్యిందా మీ ఆదివారపు అంధత్వం?

## ఆది సమాజములన్నీ ఏ ఏ పండుగలు చేసారో చూద్దాం

ఆది సమాజములన్నీ బైబిలు క్యాలెండరును అనుసరిస్తూ ఆ పండుగలనే చేసారు. రక్షకుడైన మెస్సీయ మరియు అపోస్తలులు బైబిల్ క్యాలెండరునే అనుసరించారు. బైబిల్లో వ్రాయబడిన పండుగలన్నీ బైబిల్ క్యాలెండర్‌ను బట్టే మనకు అర్థం కాగలవు.

**బైబిల్ పండుగలు :** (లేవీ 23వ అధ్యాయం)

| | |
|---|---|
| 1. పస్కాపండుగ | నీసాను 14వ తేదీ |
| 2. పులియని రొట్టెల పండుగ | నీసాను 15-21 తేదీలు |
| 3. వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) | సీవాన్‌లో ఒక మొదటిరోజు |
| 4. జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ | ఏతనీము 1వ తేదీ |
| 5. పాప ప్రాయశ్చిత్తార్ధ దినము | ఏతనీము 10వ తేదీ |
| 6. పర్ణశాలల పండుగ | ఏతనీము 15-21 |
| 7. మహాదినమైన అంత్యదినము | ఏతనీము 22. |

**మన రక్షకుడైన యషువ మెస్సీయ ఆచరించిన పండుగలు**

| | | |
|---|---|---|
| 1. పస్కా పండుగ | : | లూకా 2:40-42. |
| 2. పర్ణశాలల పండుగ | : | యోహాను 7:2. |
| 3. మహాదినమైన అంత్యదినము | : | యోహాను 7:37. |

**మన ఆది అపోస్తలులు ఆచరించిన పండుగలు**

| | | |
|---|---|---|
| 1. వారముల పండుగ | | |
| పెంతెకోస్తు పండుగ | : | అ॥కార్య॥ 2:1, 20:16, 1కొరింథి 16:9 |
| 2. పులియని రొట్టెల పండుగ దినముల | : | అ॥కార్య॥ 12:3, 20:6, 1 కొరింథీ 5:7,8. |
| 3. పస్కా పండుగ | : | అ॥కార్య॥ 12:4, 1కొరింథీ 5:7. |
| 4. పాప ప్రాయశ్చిత్తార్ధ దినము (ఉపవాస దినము) | : | అ॥కార్య॥ 27:9 |
| 5. పర్ణశాలల పండుగ | : | యోహాను 7:2-14,37, (అ॥కార్య॥ 18:21 ఈ వాక్యం తెలుగు బైబిల్లో లేదు ఇంగ్లీషు బైబిల్లో చూడండి). |

ఇవి బైబిల్లో వ్రాయబడిన పండుగలు : ఆది అపోస్తలుల బోధంటూ పండుగలు లేవని కొందరు, పండుగలు లేకపోవడమేమిటి పండుగలు ఉన్నాయి అంటూ బైబిల్లో లేని క్రిస్టమస్, గుడ్‌ఫ్రైడ్-ఈస్టర్ సన్‌డే, జనవరి 1 క్రొత్త సం॥రము, డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్, మొ॥నవి చేస్తూ అది అపోస్తలుల బోధంటే వాక్యమెరిగిన వారు ఎలా నమ్మాలి? వాక్యాన్ని కలపకూడదు తీసివేయకూడదని ప్రకటన 22:18, ద్వితి 4:2, 12:32, సామెతలు 30:5-6 చూపిస్తూ కలిపి చెరుపుతుంది ఎవరు? ఈ క్రైస్తవ బోధకులు కారా? వాక్య ప్రకారంగా సమాధానం ఇవ్వండి. **(సశేషం)**

## హెల్లేనీయులెవరు?

Bibile Telescope, **Dr. U. Sanjeeva Rao**, D.No. 3-335,
Near Old Post Office, **Bommuru** - 5331 124,
Rajahmundry. E.G.Dt., Cell : 94405 96299

-కాలగమనంలో కొన్ని పదాలు ఆవిర్భవిస్తూ ఉంటాయి. గ్రీకు దేశ ప్రజలు మాట్లాడే భాషను "హెల్లేని భాష" అంటారు. గ్రీకు హెల్లేని అనే పదాలను పర్యాయ పదాలుగా వాడటం పరిపాటి. గ్రీకు వీరుడు అలెగ్జాండర్ ది గ్రేట్ సామ్రాజ్యాన్ని స్థాపించాక గ్రీకు సంస్కృతి ప్రపంచంపై చెరగని ముద్రవేసింది. గ్రీకు సామ్రాజ్యం క్రీ॥పూ॥ 331లో స్థాపించబడింది. ప్రపంచాన్ని పాలించిన సప్త సామ్రాజ్యాలలో ఏ సామ్రాజ్యం వేయని సాంస్కృతికముద్ర గ్రీకు సామ్రాజ్యం వేసింది. మొదటి శతాబ్దం వచ్చేసరికి రోమా సామ్రాజ్యం ప్రపంచాన్ని పాలిస్తున్నప్పటికీ అంతర్జాతీయ భాషగా గ్రీకు అమల్లో ఉంది.

గ్రీకు భాష మాట్లాడి, గ్రీకు సంస్కృతి అలవర్చుకున్న ప్రజలను కూడా హెల్లేనీయులు అన్నారు.

మరి ముఖ్యంగా కొత్త నిబంధన గ్రంథంలో ఆయా దేశాలలో చెదిరి ఉన్న ఇశ్రాయేలీయులను “గ్రీకులు / హెల్లేనీయులు” అన్నారు. అ॥కార్య॥ 6:1, 9:29. వీరు జన్మతః ఇశ్రాయేలీయులైనప్పటికీ సున్నతి ఆచారాన్ని, తోరా జీవితాన్ని వదిలేసి అన్యుల్లో కలిసిపోయారు ఉదా : తీతు, తిమోతి కుటుంభీకులు హెల్లేనియులు – గలతి 2:3, అంటే గ్రీస్ దేశస్తులని కాదు. గ్రీకు (హెల్లేని) భాష మాట్లాడు ఇశ్రాయేలీయుణ్ని పెండ్లాడింది. అ॥కా॥ 6:1.

ఇశ్రాయేలీయులు దేవుని ధర్మశాస్త్రాన్ని అతిక్రమించినందుకు క్రీ॥పూ॥ 722లో 10 గోత్రాల అష్షూరు చెరుకు, యూదులు క్రీ॥పూ॥ 586లో బబులోను చెరకు అప్పగింపబడ్డారు. ప్రపంచ నలుమూలలకు చెదరగొట్టబడ్డారు. గ్రీకు చక్రవర్తి అంతియోకస్ ఎపి ఫ్రేనస్ కాలంలో (175–16 బి.సి) శ్రమలకు తట్టుకోలేక అనేక మంది యూదులు సున్నతి మానేసారు. చేయించుకొన్నవారు అనేకులు (ప్లాస్టిక్) సర్జరీ చేయించుకున్నారట.

మొదటి శతాబ్ద కాలం నాటికి కొద్దిమంది మాత్రమే యెరూషలేంలో నిష్టగా జీవించేవారు. మిగిలిగిన వారంతా గ్రీకు మృగ సంస్కృతితో ప్రభావితులయ్యారు. చివరకు సున్నతి కూడా మానేసారు. వీరికి “ఆక్రోబస్థియ” (Acrobustia) అనే పదం వాడబడింది గ్రీకు బైబిల్‌ల్లో! అంటే “సున్నతి పోగొట్టుకొన్నవారు” (Tossed away fore-skinned) అని అర్థం. “ఆక్రోబస్థియ” అనేది గ్రీకు పదం. దానికి సమాన గ్రీకు / ఇంగ్లీషు పదం లేదు. సున్నతి గలవారికి (Peritome) అని సున్నతి లేనివారికి (Aperitome) అని గ్రీకులో వాడారు. ఈ పదాలను బట్టి ఇంగ్లీషులో Circumcised= సున్నతి పొందిన, Un-Circumcised= సున్నతి లేని అని తర్జుమా జరిగింది. తెలుగు బైబిల్‌ల్లో సున్నతి గలవారిని యూదులని, సున్నతి లేనివారందరిని అన్యులు (Gentiles) అని తర్జుమా చేసారు. వాస్తవానికి సున్నతి ధర్మం ఉండి కోల్పోయిన అన్యజనులుగా పిలువడిన ఇశ్రాయేలీయులకు, పక్కా అన్యులు (Pagan Gentiles) కు చాలా తేడా ఉంది. సున్నతి వదిలేసి అన్యులుగా పిలువబడుతున్న ఇశ్రాయేలీయులు విరవబడిన ఒలీకొమ్మలు పాగన్ అన్యులు అడవి ఒలీవ కొమ్మలు – రోమా 11:17. చెదిరి పోయిన ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రాని వదిలేసి అన్యుల్లో కలిసిపోయి అన్యులు (Gerim) గా పిలువబడ్డారు – ఆమోసు 9:1 అ॥కా॥ 15:15–18.వీరినే సౌలు భక్తుడు హెల్లేనీయులు / గ్రీకు దేశస్తులుగా పిలిచాడు. “నేను యూదులకు, హెల్లేనీయులకు ఋణస్థుని అంటున్నాడు. – రోమా 1:14, 16, 2:9. హెల్లేనీయులనగా చెదిరిపోయిన ఇశ్రాయేలీయులని యోహాను సువార్త 7:35 వచనం ఋజువు చేస్తుంది. హిబ్రు బైబిల్‌ల్లో చెదిరి ఉన్న ఇశ్రాయేలీయును “గెరిమ్” (Gerim) అని పిలిచారు.

కాబట్టి తెలుగు బైబిల్‌ల్లో “అన్యులు అని ఉన్న ప్రతిచోట పేగన్ అన్యుల గురించే అనుకుంటే పప్పులో అడుగేసినట్లే! అన్యజనులు అనే పదం అనేకచోట్ల చెదిరిపోయిన ఇశ్రాయేలీయులను సూచిస్తుంది. ఉదా : రోమా 9:23–26లోని ప్రవచనము అన్యజనాంగము గురించి అన్నట్లు ఉంది. వాస్తవానికది చెదిరిపోయి అన్యులుగా పిలువబడుతున్న ఇశ్రాయేలు జనాంగంను గూర్చి చెప్పినది. హూషేయ 1:10లో చెప్పిన ప్రవచనాన్ని సౌలు వారికి గుర్తు చేస్తున్నాడు. కాబట్టి, హెల్లేనీయులనగా ఆయా దేశాలలో చెదరి ఉన్న ఇశ్రాయేలీయులని అర్థం.

## పాపం పసివాళ్ళు!

Bibile Telescope, **Dr. U. Sanjeeva Rao,**

ఈ మధ్య పసిడి పంటలు పండించడానికి తీసిన బోరు బావులు పసిపిల్లల ప్రాణాలు హరిస్తున్నాయి. పుడమి తల్లి కడుపు కోత కన్న తల్లి కడుపు కోతగా మిగులుతోంది. పెద్దల అజాగ్రత్తకి, ధర్మ రాహిత్యానికి చిన్నారుల ప్రాణాలు ప్రాయశ్చిత్తం అవుతున్నాయి. నిన్నటికి నిన్న హర్యానాకు చెందిన ప్రిన్స్ (5) బోరు బావిలో పడ్డ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భగవంతుని దయవల్ల, ప్రభుత్వ యంత్రాంగం కృషివల్ల పసివాడి ప్రాణాలు దక్కాయి. ఇలాంటి సంఘటనలు తరుచు జరుగుతున్నప్పటికి వాటి నివారణకు సరియైన చర్య తీసుకోకపోవడం విచారకరం.

ప్రజల్లోను పాలకుల్లోను ధర్మబద్ధత కోరవడటం (Lawlessness) వల్లే యిలాంటి సంఘటనలు చోటుచేసుకొంటున్నాయి. భవిష్యత్ జ్ఞానం తెలసిన ఎలోహీం ప్రజల అజాగ్రత్తను గుర్తించి ముందుగానే ధార్మిక సూత్రాలు నిర్ధేశించాడు. భక్తి మార్గంలో భద్రతా సూత్రాలు (Statutes) బోధించాడు. దైవిక ధర్మం సనాతన ధర్మం శాశ్వత ధర్మం. ఆయన ధర్మం అన్ని కాలలకు వర్తిస్తుంది. ఈ గోతుల గురించి ధర్మశాస్త్రం (తోరా) ఏంచెబుతోందో పరిశీలిద్దాం.

ఒకడు గొయ్యి తవ్వి దాన్ని కప్పకపోవుట వలన, లేక గోతిమీద కప్పు తీయుటవలన, దానిలో ఎద్దు, గాడిద మొదలగు (ఏ ప్రాణియైన) పడిన పక్షమున ఆ గొయ్యి తవ్వించిన వ్యక్తి ఆ నష్టము అచ్చుకోవలెను. నిర్గమకాండం 21:33,34. అంటే ఆ గొయ్యి తవ్వించిన వ్యక్తి గోతిని భద్రం చెయ్యాలి.

నీళ్ళ కొరకని పుడమి తల్లి గెండెకోసి (బోరు తవ్వి) పూడ్చకపోతే ఎలోహీం దృష్టిలో నేరం (ఆజ్ఞాతిక్రమం), ఆ గోతిలోపడి ఎవరైన చనిపోతే ఆ భూమికి రక్తాపరాధం ప్రాప్తించి శాపం మూటగట్టుకుంటారు. రక్తం ఒలికిన భూమిలో పచ్చటి పైరుకు బదులు గచ్చపొదలు, ముళ్ళతుప్పలు మొలుస్తాయి. ఆదికాండం 4:11. బావుల విషయంలో భద్రం వహించని బడాబాలుల్ని ధర్మం(Torah) వైపు మేల్కొలపాలి. ధరణిపై ధర్మాన్ని పునఃస్తాపిస్తేనే ప్రకృతి చక్రం ఫలవంతమైన ఋతువులను అందిస్తోంది. నింగి నీళ్ళ నిస్తుంది. నీళ్ళులేని బోరులు తవ్వి బాలల్ని పోగొట్టుకొని బోరు బోరున ఏడవాల్సిన పని ఉండదు. ధర్మోరక్షితి, రక్షితః.

## పొరుగువాని భార్య

- **నీ పొరుగువాని భార్యను ఆశింపకూడదు. ద్వితీ 5:20**
- **ఒకడు తన ఒడిలో అగ్నినుంచుకొనినయెడల వాని వస్త్రములు కాలకుండునా?ఒకడు నిప్పులమీద నడిచిన యెడల వానిపాదములు కమలకుండునా? తన పొరుగువాని భార్యను కూడువాడు ఆ ప్రకారమే నాశనమగును. ఆమెను ముట్టువాడు శిక్ష తప్పించుకొనడు. సామెతలు 6:27–29.32,33.**
- **నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసినైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు. అని చెప్పెను. నిర్గమ 20:17.**
- **బాగుగా బలిసిన గుఱ్ఱములవలె ప్రతివాడును ఇటు అటు తిరుగుచు తన పొరుగువాని భార్య వెంబడి సకిలించును. అట్టి కార్యములనుబట్టి నేను దండింపకుందునా? అట్టి జనముమీద నా కోపము తీర్చుకొనకుందునా? ఇదే యావె వాక్కు. యిర్మీయా 5:8,9.**

ఈ వ్యభిచారపు లోకంలో మూతిమీద మీసం రాని కుర్రకొంకల దగ్గరనుండి ఒక గంటలో గోతికిపోయే ముసలాడి వరకూ స్త్రీని చూస్తే వ్యామోహపుచూపేగాని మాతృత్వపు వైఖరిలో, లేక సహోదరి భావంలో చూడడం చాలా అరుదైపోయింది. ఇంట్లో బంగారంలాంటి భార్య ఉన్నా పొరుగువాని భార్యను చూసేసరికి పల్లు పులవడం. ఒళ్ళు అదుపు తప్పడం మొదలగు కార్యములు జరుగుతూ ఉంటాయి. ఎందుకో తెలుసా? ఎలోహీంద్వారా తన్నులు తినడానికి, సమాజంలో గౌరవం పోగొట్టుకోవడానికి, కుటుంభాన్ని సర్వనాశనం చేసుకోవడానికి, అక్కడ ఇక్కడ పట్టుబడి పెద్దలచేత గడ్డి పెట్టించుకోవడానికి మొదలగు హీన పరిస్థితికి దిగజారడానికే ఈపని చెయ్యడం.

బైబిలు అబద్ధం కాదు. బైబిలులోని ఏమాట అబద్ధం కానేరదు. ప్రాక్టికల్‌గా నేను అనేకమంది జీవితాలను పరిశీలించే ఈ విషయాలను వ్రాస్తున్నాను. యావెభయం ఉన్న స్త్రీగాని పరుషుడుగాని వ్యభిచారం, జారత్వం చెయ్యరు. ఈవిషయంలో బైబిల్లో నాకు కనిపించిన ఇద్దరు వ్యక్తులను మీకు పరిచయం చేస్తాను. 1. యోబు , 2. యోసేపు. వీరి పవిత్రమైన ఉద్దేశ్యాలు బైబిలు చదివే ప్రతీ వ్యక్తి పాటిస్తే క్రైస్తవలోకంలో వ్యభిచారం. జారత్వం (ఎయిడ్స్) అరికట్టబడతాది.

యోబు : 31:1–12 వరకూ చదవండి. ఎంత చక్కటి నిర్ణయం! యోబు కన్నులతో నిబంధన చేసుకున్నాడు. (పాపం అంతా కళ్ళల్లోనే ఉంది. పాపమంతా చూపులేనే ఉంది. నీ చూపు సరి కానపుడు నీ హృదయం సరికాదు. అందుకే నీవు సరిగ్గా చూడలేవు).ఎలోహీం ఆజ్ఞనుగూర్చి ఆలోచిస్తున్నాడు. దానివలన వచ్చే శిక్ష ఏమిటో చెపుతున్నాడు. 9,10 వచనాల్లోని లోతైన వాస్తవాన్ని చూపిస్తున్నాడు. **“నేను హృదయమున పరస్త్రీని మోహించినయెడల నా పొరుగువాని ద్వారమున నేను పొంచియున్నయెడల, నా భార్య వేరొకని తిరుగలి విసరునుగాక. ఇతరులు ఆమెను కూడుదురుగాక”.**

యోబులా దావీదు ఆలోచించలేదు. కళ్ళల్లో కామాన్ని నింపుకుని, ఒళ్ళు కామాతురతకు అప్పగించి ఊరియా భార్యను రప్పించుకున్నాడు. తండ్రి నామము దూషణపాలు అవ్వడానికి, ఆయన శత్రువులకు గొప్ప హేతువు కలుగజేసాడు. ఇతడు చేసినపని ఎలోహీంనకు దుష్కార్యముగా ఉంది. ఈ దుష్కార్యంలోనూ, ఈ పాపంలోనూ, ఎంతో ఆనందం పొందేసానని అనుకున్నాడేగాని, అతని భార్యలందరినీ, తనంతట తనే చెరిపించుకున్న సంగతి అతనికి అర్థం కాలేదు. దయతో ఈ వచనాలన్నీ చదవండి. 2సమూయేలు 11+12 అధ్యాయములు 16:22, 20:3, మహా మేధావిగా ఫీలయ్యిన దావీదు, ఎంతో నేర్పుగా తన ధనబలంతోనూ, తన కుయుక్తి ఆలోచనలతోను మనుష్యుల కళ్ళు కప్పి రాజ్యంలో ఎవరికీ అనుమానం రాకుండా ఊరియాను తన సి.ఐ.డి. తో చంపించి దానికి మరలా ప్రజల మధ్యకు వచ్చి అబీమెలెకును (2సమూ 11:20,21 న్యాయాధి 9:52–54) రిఫర్ చేస్తూ నంగనాచి ప్రసంగం చేసి తన తప్పును కవర్ చేసుకున్నాననుకున్నాడు. కాని ఎలోహీం చేతినుండి తప్పించుకోలేకపోయాడు. మన ఎలోహీం వ్యభిచారాన్ని సహించేవాడు కాడు. (1 కొరింథీ 10:8). దావీదు మహారాజుగారు బ్రతికి ఉండగానే వారి భార్యలు విధవరాండ్రవలె ఉన్నారని వాక్య చెపుతుంది. (2సమూ 20:3) అంటే ఈయనగారు బ్రతికి ఉన్నట్టా? చచ్చినట్టా? బెత్సెబా విషయంలో ఉరియాని చంపించాడు. ఈయనగారి భార్యల విషయంలో ఈయన చచ్చాడు. సోదరుడా! సోదరీ! యోబు 31:9,10 వచనాలు దావీదుకి అక్షరాలా వర్తించినాయి చూసారా?

దావీదుని ఎలోహీం ఎంతో ప్రేమించాడు. దీవించాడు. ఎంతో ఉన్నతమైన స్థితికి హెచ్చించినా తన పాపాన్ని మాత్రం దాచివేసి ఆయన పక్షపాతి కాలేదు. గనుక నిన్ను నన్ను అసలే వదిలిపెట్టాడు. పరిశుద్ధత లేకుండా సర్వాధికారిని ఎవరూ చూడలేరు. వ్యభిచారం అనేది ఒక అపవిత్రాత్మ. అదొక సాతాను ఆత్మ. అది ఆవరిస్తే కళ్ళల్లో మైకం కమ్మివేస్తాది. స్త్రీలను చూసే సరికి సకిలిస్తారు. ఆ గాలి సోకేసరికి మైనంలా కరిగిపోతారు. టిప్ టాప్‌గా తయారయ్యి ముసలి వెంట్రుకలకు నలుపు కోటింగ్ కొట్టి, సూటు, బూటు, వేసి, సెంట్ కొట్టి స్త్రీలను చూసేసరికి మెలికలు తిరిగిపోతూ ఉంటారు. బట్టతలవాడుకూడా జేబులో దువ్వెన పెట్టుకుంటాడు. అద్దంకూడా పర్సులోనే ఉంటుంది. ఆకర్షణ కొరకు ఆ అపవిత్రాత్మ ఉపయోగించే సాధనాలు అవి. **“వ్యభిచార మనస్సు వారిని త్రోవ తప్పింపగా వారు తమ ఎలోహీంను విసర్జించి వ్యభిచరింతురు” హోషేయ 4:12.**

యోసేపు ఏమంటున్నాడో చూద్దామా! ఆదికాండం 39:9 **“నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి ఎలోహీంనకు విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను.”** పొరుగువాని భార్యతో వ్యవహరించడం ఘోరమైన దుష్కార్యమనీ, ఎలోహీంకి విరోధమైన పాపమనీ యోసేపుకి తెలుసు. అది నీకు తెలియడంలేదా? అన్యరాజుల సాక్ష్యం విందామా? ఆదికాండం 12:10–20, పొరుగువాని భార్యను ఇంట్లో చేర్చుకున్నందున ఫరోకి వచ్చిన శిక్షను చదవండి. 17,18 వచనాలు, “మహా వేధనలచేత బాధించెను”. పొరుగువాని భార్యను చూచి సకిలించే ఆత్మ కలిగినవాడా! నీకు ఇలాంటి బాధలు కావాలా? చిత్తకార్తి కుక్క బుద్ధి మార్చుకో.

**ఆదికాండం 20:1–18 – “నీవు నీ యింట చేర్చుకొనిన స్త్రీ ఒక పురుషునికి భార్య గనుక ఆమె నిమిత్తము నీవు చచ్చిన వాడవు సుమా! అని చెప్పెను. – నీవు ఆమెను అతనికప్పగించని యెడల నీవునూ నీ వారందరును నిశ్చయముగా చచ్చెదరని తెలుసుకొనమని స్వప్నమందు అతనితో చెప్పెను.”** పొరుగువాని భార్యను నీ ఇంట్లో పెట్టుకొని సమూలంగా చావుకోరుకుంటావా? తన భార్యను తనకు అప్పగిస్తావా? కోరుకో 18వ వచనం చదువు. ఆదికాండం 26:6–11. పొరుగువాని భార్యతో పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే పాతకం తెచ్చి పెట్టుకున్నట్టేనట 10వ వచనం.

**– ఈ మనుష్యుని జోలికైననూ ఇతని భార్య జోలికైననూ వెళ్ళువాడు నిశ్చయముగా మరణశిక్ష పొందునని తన ప్రజలందరికీ ఆజ్ఞాపించెను. 11.**

అబద్ధపు బోధకులు వ్యభిచారులుగానే ఉంటారు. యిర్మీయా 29:22, ప్రార్థన సమయంలో నాయనగారు, పడకగదిలో ఆయనగారు. ఇలాంటి దుష్టప్రవర్తన గలవారిని ఎంతోమందిని చూసాను. చెల్లెమా! బాగున్నావా అంటూ రావడం అమ్నోనుగాడిలా (2సమూ 13వ అధ్యాయం) అనుమానం రాకుండా అమాయకపు అమ్మాయిలను అవకాశం చూసి మోసం చెయ్యడంలాంటి భక్తి వేషంలో ఉన్న అన్నయ్యలూ నాకు తెలుసు. మీరు అమ్నోనులా అవుతారామో? (2సమూ 13:22 26:28) ఎలోహీంద్వారా మీ చావుదగ్గరపడకముందే ఆ పాపపు పనులు మానండి. వయస్సు వరస, కూడా చూడకుండా నీచంగా ప్రవర్తించే విశ్వాసులను చూసాను. అయ్యో! మీ కుటుంభాలు పతనమయ్యిపోతాయి. జాగ్రత్త – యోబు (31:1–12) యోసేపు (ఆది 39:9)లా పవిత్రంగా జీవించు ఏకత్వం ఎలోహీంది. బహుళత్వం దయ్యానిది.

ఆఖరిగా! ఆదాము దగ్గరకు హవ్వనే (హవ్వలను కాదు) తీసుకొచ్చి ఇదిగో నీ భార్య (భార్యలు కాదు) అని అన్నాడు.

హవ్వకు ఆదామును (ఆదాములను కాదు) చూపించి ఇదిగో నీ భర్త (భర్తలు కాదు) అని అన్నాడు

**అయినను జారత్వములు జరుగుచున్నందున ప్రతి వానికి సొంత భార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెను. (1కొరింథి 7:2)**

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma © . All Rights reserved